@netifocusnews @focustv http://epaper.netifocusnews.com
www.netifocusnews.com
TS-18-0006625

FOCUS TELUGU TV
అనునిత్యం - ప్రజాపక్షం

నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

హైదరాబాద్
ఆదివారం
18-08-2024
వెల రూ.4/-
సంపుటి: 01 సంచిక: 362
పేజీలు: 04

Published From: Hyderabad
Editor: Mahankali Tharun

# ఝాన్సీరెడ్డి అడుగు..

Best Wishes!

# అభివృద్ధి వైపు పరుగు

- పాలకుర్తి అభివృద్ధి కోసం అమెరికా నుండి వచ్చిన ఆ.. జేజమ్మ.. ఝాన్సీ రెడ్డమ్మ..
- ప్రగతి పట్టాలపై పాలకుర్తి..
- ఆదర్శ నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా అడుగులు
- ప్రవాహంలా చేరికలు.. ప్రతిపక్షాలకు ముచ్చెమటలు
- ఝాన్సీరెడ్డిని ప్రశంసించిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, (నేటి ఫోకస్ న్యూస్ దినపత్రిక)-ఆగస్టు17:

ఈ పోటీ ప్రపంచంలో ఒకరిని మించి ఒకరు.. కీర్తి.. పేరు ప్రతిష్టలు.. అంచనాలకు మించిన ఆస్తులు కూడపెట్టుకుంటున్న ఈ రోజుల్లో...సాటి మనిషికి సాయం చేయాలనే యావ ఎందరికి ఉంటుందీ చెప్పండి? అమెరికాలంటి పెద్ద దేశంలో ఆధునిక టెక్నాలజీలో అనుభవాలను కూడ కట్టుకొని, చెమటోర్చి ఎంతో కష్టపడి సంపాధించిన సంపాధనతో తృప్తిలేదు. ఈ సమాజానికి ఏదో చేయాలని తలంపుతో మాతృభూమికి వచ్చింది..పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఎక్కడ పుట్టావని కాదు.. ఎక్కడ పెరిగావని ముఖ్యం కాదు.. ఈ సమాజానికి ఏమి చేశామన్నది ముఖ్యం. ఈ సమాజం నాకేమి ఇచ్చింది అన్నది కాదు.. నీవు సమాజానికి ఏమి ఇచ్చామన్నది కావాలి.ఆ బాటను ఎంచుకొని ఎన్నో ఒడుదొడుకులు ఎదురైన మడమ తిప్పలేదు. ముందుకు సాగుతునే వుంది హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి.తన సామాజిక సేవ ప్రస్థానానికి మొదట తన అత్తగారి ఊరైన చర్లపాలెంలో మొదలు పెట్టింది.అప్పటి నుండి తను బలహీన బడుగులకు భరోసాగా.. అనాధలకు అమ్మగా.. చదువుల సరస్వతిగా.. గ్రామాలపాలనకు గొడుగుగా.. వైద్యం అందించుటకు సంజీవనిగా.. పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి పరిపాలన దక్ష్యకురాలిగా.. నిత్యం ప్రజలమదిలో కదులుతూ.. మెదులుతూ.. కనిపిస్తూ.. వినిపించే మంచి మనసున్న మిగతా 2లో..











# ఝాన్సీరెడ్డి అడుగు..

Best Wishes!

# అభివృద్ధి వైపు పరుగు









(మొదటి పేజీ తరువాయి..)

**వ్యక్తి ఎవరంటే.. హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి.** వీరు అగ్రకుల సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అయినా..సబ్బండవర్గాలతో కలిసిపోయి కష్టాలు తీర్చే తల్లిగా ఝాన్సీ రెడ్డి. పల్లెలె దేశానికి పట్టు కొమ్మలని మహాత్మగాంధీ కన్న కలలను సాకారం చేస్తుంది.పాలకుర్తి నియోజకవర్గం 3 జిల్లాలైన వరంగల్ రూరల్, జనగాం, మహబూబాబాద్‌లో ఆనుకొని విస్తరించి ఉంది. రాష్ట్రంలో జరిగిన ఎన్నికలలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి.ప్రజలు ఆశించినట్లు తెలంగాణ రాష్ట్రం గత పదేళ్ల కాలంలో ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదు. అందుకే రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టింది. ఇక పాలకుర్తి నియోజకవర్గం విషయానికి వస్తే ఓటమి ఎరుగని నేత, రాజకీయ రంగంలో సుధీర్ఘ అనుభవం ఉన్న నాయకుడు ఎర్రబెల్లి దయాకర్‌రావును ముచ్చెమటలు పట్టించి ఓటమి పాలు చేసిన వీరా వనిత ధ్యైర్యశాలిగా ఝాన్సీ రెడ్డి పేరుతెచ్చుకుంది.అప్పటి నుండి పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్‌లోకి బీఆర్ఎస్ నుండి చోట,మోట నేతలు చేరికల బాటపట్టారు. ఒకరా.. ఇద్దరా.. ఒక గ్రామం నుండా.. రెండు గ్రామాల నుండా.. మొత్తం నియోజకవర్గం నుండి మెజార్టీగా వచ్చి చేరి కాంగ్రెస్ కండువ కప్పుకున్నారు.ఇది ఝాన్సీ రెడ్డి పరిపాలన దక్షత,రాజకీయ వ్యూహ రచనకు నిదర్శనంగా చెప్పవచ్చు.వచ్చి చేరే నేతలకు, కార్యకర్తలకు వారి స్థాయిని బట్టి సముచిత స్థానం కల్పించడం మరో విశేషంగా చెప్పవచ్చు.

**ఈ నియోజకవర్గాన్ని ప్రగతి పథంలోకి** పరుగుపెట్టిస్తుంది.. ఝాన్సీ రెడ్డి గ్రామాలను దేవాలయాలుగా ఎంచుకొని అంతఃకరణ శుద్ధితో ప్రతి ఇంటిని, ప్రతి గుండెను తట్టుతుంది. అవసరాలు తీర్చే కల్పవల్లిలా... ప్రభుత్వ పథకాలు పార్టీలకు అతీతంగా పారదర్శకంగా ప్రజలకు చేరవేస్తు.. నిఖర్సయిన ప్రజాప్రతినిధిగా పేరు తెచ్చుకుంటుంది. ప్రజాప్రతినిధి అంటే ఇలా ఉండాలని అందరి మన్నలను పొందుతుంది హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి.తన గ్రామాల్లో ప్రజా సేవకు తరలివస్తుంటే.. పంద్రాగస్టులో మువ్వనెల జెండాలా.. దసర పండుగలో మహిళలచేతిలో బతుకమ్మలా.. పచ్చని చేలలో పాలపిట్టలా.. జమ్మిచెట్టులో ధ్యైర్యలక్ష్మిలా.. ఉగాది పండుగలో మగవాళ్ల చేతిలో పనిముట్టులా.. బాలల పండుగ రోజున చిన్నారుల మోములో చిరునవ్వులా.. వారి చేతిలో పలక బలపంలా.. దీపావళి పండుగనాడు వెలుగులు చిమ్మె దీపాంతంలా కనిపిస్తుంది. ఝాన్సీ రెడ్డి అంటే ఓ భరోసా.. ఓ నమ్మకం.. తన ధ్యాస అంత సమాజసేవే.. కులసంఘాలకు సజవసత్వాలు నూరిపోసి,మహిళా సంఘాలకు మమతలు పంచి, బడుగు బలహీన వర్గాలకు మంచి నేస్తమై.. కారుచీకట్లో కాంతి పుంజమై వెలుగు దారిని చూపుతుంది. గుంతలు పడ్డా ఇరుకు రోడ్లకు మెరుగులు దిద్ది,వాటిని విస్తరించి ఒక గ్రామం నుండి మరో గ్రామానికి స్నేహ బంధాలను పెంచుతున్న పెద్ద మనసున్న తల్లి. వీరిని స్వయాన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి పరాయి దేశం అయిన దక్షిణ కొరియాలో ఓ సమావేశంలో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందనుటకు నిదర్శనం పాలకుర్తి నియోజకవర్గం అన్నారు.అక్కడ మొన్న జరిగిన ఎన్నికల్లో సాంకేతికంగా హనుమాండ్ల ఝాన్సీ రెడ్డికి ఇబ్బంది ఎదురైన, మొక్కవోని ధ్యైర్యంతో తన స్థానంలో తన కోడలు యశస్వినిరెడ్డిని ఎన్నికల బరిలో నిలబెట్టి రాజకీయంలో కాకలుతిరిగిన నేత ఎర్రబెల్లి దయాకర్‌రావుని ఓడించి తనేందో నిరూపించుకుంది ఝాన్సీ రెడ్డి, ఆమె ధ్యైర్యాన్ని మెచ్చుకుంటు కితాబు ఇవ్వడమంటే మామూలు విషయం కాదు.అందుకే పాలకుర్తి నియాజకవర్గ ప్రజలు జయహో.. జేజమ్మ.. మన ఝాన్సమ్మ.. అంటూ జనం నీరాజనాలు పలుకుతున్నారు.మీరు నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరేన్నో జరుపుకోవాలని, మీరు ఆయురారోగ్యంగా, అష్టశ్వర్యాలతో తులతూగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు.







(అలాగే.. "నేటి ఫోకస్ న్యూస్ దినపత్రిక" యాజమాన్యం, ఇతర జర్నలిస్టులు, సిబ్బంది కూడా మనసార కోరుకుంటున్నారు...)
















